## పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

డిచ్‌పల్లి, మార్చి 18 : మండల కేంద్రంలో బెయేర్షెబా చర్చిలో రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పాస్టర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ కార్య వర్గం రెండేండ్లపాటు కొనసాగనున్నది. అధ్యక్షుడిగా మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.ఆమోస్, కార్యదర్శిగా ఎం.బాలస్వామి, కోశాధికారులుగా దినకర్, ప్రసాద్, ఉపాధ్యక్షులుగా స్టీవెన్‌కుమార్, అబ్రహం,కె.అనోక్, డేవిడ్, సామ్యూల్, సుధీర్, థామస్, సహాయ కార్యదర్శులుగా ఎన్.దేవీదాస్, జెమ్స్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాబర్ట్ వాస, అబ్రహం, ఎబినైజర్, సభ్యులుగా ఆశీర్వాదం, జానానందం, ప్రకాశ్, యోహాన్, సలహాదారులుగా యేసుకుమార్, మోసే, యేసురత్నంను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా ధ్వజారోహణం

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

ఇందల్వాయి, మార్చి 18: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ స్థాపన ఘనంగా నిర్వహించారు. హంపీ పీఠాధిపతి విద్యారణ్యభారతి స్వామి ఆధ్వర్యంలో ధ్వజారోహణ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, రత్నధాతు, యంత్రస్థాపన, ధ్వజప్రతిష్ఠ, బలి, పూర్ణాహుతి, ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను గంగప్రసాద్ శర్మ దీక్షిత్ ఆధ్వర్యంలో కొనసాగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

ఖలీల్‌వాడి, మార్చి 18 : జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా 'పెయింట్ యువర్ డ్రీమ్స్' అనే అంశంపై సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించడానికి నిరంతర అభ్యాసం, కృషి వంటి అంశాలను ప్రస్తావించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేసే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ప్రశాంతంగా 'పది' పరీక్షలు

రెంజల్‌లోని పరీక్షా కేంద్రంలో విద్యార్థులు

ఇందల్వాయి/ ధర్పల్లి/రుద్రూర్/చందూర్, మార్చి 18 : జిల్లాలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు కొనసాగాయి. ఇందల్వాయి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌కు నూతనంగా ఎస్సెస్సీ సెంటర్ మంజూరు కావడంతో సరస్వతీ విగ్రహానికి పూజలు చేశారు. చందూర్, మోస్రాలో పదో తరగతి పరీక్షా కేంద్రాలను తహసీల్దార్లు శాంత, సాయిలు పరిశీలించారు. ధర్పల్లి మండలంలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ధర్పల్లి ఆదర్శ పాఠశాలలో రెండు, జడ్పీహెచ్ఎస్ దుబ్బాక, జడ్పీహెచ్ఎస్ రామడ్గు కలిపి మొత్తం 460 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. రుద్రూర్ మండల పరిధిలో ఉన్న రెండు కేంద్రాల్లో మొత్తం 372మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో 152 మందికి ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. మోడల్ స్కూల్‌లో 220మంది విద్యార్థులకు అందరూ హాజరయ్యారు.

శక్కర్‌నగర్/మాక్లూర్/మోర్తాడ్/రెంజల్, మార్చి 18: బోధన్ పట్టణంలోని పది కేంద్రాలు, బోధన్, సాలూరా మండలాల్లోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2915 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, ఆరుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి నాగనాథ్ తెలిపారు. 13 కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కమ్మర్‌పల్లి మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో 467 మంది విద్యార్థులకు 465 మంది హాజరయ్యారు. కమ్మర్‌పల్లిలో ఒకరు, కోనాసముందర్‌లో ఒకరు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి ఎన్. ఆంధ్రయ్య తెలిపారు. మోర్తాడ్ మండలంలోని మూడు కేంద్రాల్లో 327 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా అందరూ హాజరైనట్లు ఎంఈవో తెలిపారు. మాక్లూర్ మండలంలో ఆరు పరీక్ష కేంద్రాల్లో 630 విద్యార్థులు పరీక్షలు రాశారని ఎంఈవో రాజగంగారెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. రెంజల్, నవీపేట మండలాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈవో గణేశ్‌రావు కులకర్ణి తెలిపారు. నవీపేటలో 621మంది విద్యార్థులకు అందరూ హాజరయ్యారు. రెంజల్‌లో 337 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో చదువుతున్న దూపల్లి విద్యార్థిని డెంగీతో దవాఖానలో వైద్యం పొందుతుండడంతో గైర్హాజరైనట్లు తెలిపారు.

## మూల్యాంకన విధుల్లో పాల్గొనకపోతే చర్యలు

ఖలీల్‌వాడి, మార్చి 18: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైందని జిల్లా ఇంటర్మీడియెట్ మూల్యాంకన కేంద్రం క్యాంపు అధికారి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి రెండో విడుత అర్థశాస్త్రం, భౌతికశాస్త్రం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభంకానున్నదని పేర్కొన్నారు. మూల్యాంకన విధుల్లో పాల్గొనాల్సిన అధ్యాపకులకు ఇదివరకే ఆయా కళాశాలల లాగిన్లలో నియామక పత్రాలను ఇంటర్ బోర్డు నిక్షిప్తం చేసిందని తెలిపారు. అన్ని జూనియర్ కళాశాలల్లో వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులను రిలీవ్ చేయాలని సూచించారు. మూల్యాంకన విధులకు అధ్యాపకులను రిలీవ్ చేయని ప్రిన్సిపాళ్లపై, రిలీవ్ చేసినా విధుల్లో పాల్గొనని అధ్యాపకులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## న్యాయవాది ఇంటి ఎదుట మృతుడి బంధువుల ఆందోళన

ఆర్మూర్‌టౌన్, మార్చి18: పెర్కిట్‌లోని విద్యానగర్‌లో ఓ న్యాయవాది ఇంటి ఎదుట మృతుడు బండి గంగాధర్ బంధువులు సోమవారం ఆందోళనకు దిగారు. వారు మాట్లాడుతూ మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన బండి గంగాధర్ పెర్కిట్‌లోని విద్యానగర్‌లో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. గంగాధర్‌కు సంబంధించిన భూమిని కాజేయడానికి చేపూర్‌కు చెందిన ఓ వ్యక్తితోపాటు మరికొందరు కుట్ర పన్నినట్లు బంధువులు ఆరోపించారు. భూమి విషయంలో న్యాయవాదితోపాటు చేపూర్‌కు చెందిన ఓ వ్యక్తి ఇబ్బందికి గురిచేయడంతోనే గంగాధర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. పోలీసులు విచారణ చేపట్టి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌హెచ్‌వో రవి కుమార్ ఘటన స్థలానికి చేరుకొని న్యాయం జరిగేలా చూస్తానని చెప్పడంతో ఆందోళన విరమించారు.

## ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

వినాయక్‌నగర్, మార్చి 18: నిజామాబాద్ నగర శివారులోని నిజాంసాగర్ కాలువలో దూకి దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నార్త్ రూరల్ సీఐ సతీశ్ కుమార్,ఎస్సై అశోక్ ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో మృతదేహాలను బయటికి తీయించారు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకోగా, ఇందుకు సంబంధించిన వివరాలు.. బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామానికి చెందిన మల్లారం పెద్ద బాబయ్య (60), మల్లారం పోచవ్వ(55) దంపతులతోపాటు వారి కుమారుడు మల్లారం శేఖర్ జిల్లా కేంద్రంలోని బాబాన్ సాహెబ్ పహాడ్ దర్గా వద్ద భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నారు. బాబయ్య, పోచవ్వ దంపతులు పదిహేను రోజులకోసారి తమ గ్రామానికి వెళ్లి వచ్చేవారు. సోమవారం ఉదయం కాలువలో నీటి మట్టం తగ్గముఖం పట్టడంతో రెండు మృతదేహాలను గుర్తించిన పోలీసులు బయటికి తీయించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన శేఖర్ మృతదేహాలను చూసి తన తల్లిదండ్రులని పోలీసులకు తెలిపాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడని ఎస్సై అశోక్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సతీశ్ తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

సారంగాపూర్, మార్చి 18: మండలంలోని ఆకులకొండూర్ గ్రామశివారులో ఉన్న పల్లెప్రకృతి వనం ప్రాంగణంలో ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం శ్రమదానం నిర్వహించారు. అర ఎకరంపైన విస్తీర్ణంలో ప్రకృతివనంలో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీశ్‌తో పాటు 30 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొనగా.. వారిని మాజీ సర్పంచ్ అశోక్ అభినందించారు.

శ్రమదానం చేస్తున్న వలంటీర్లు

## నేడు రైతులతో శాస్త్రవేత్తల వీడియోకాన్ఫరెన్స్

ధర్పల్లి, మార్చి 18 : పంటలకు సంబంధించిన సమస్యలు, నూతన సాగు విధానాలు, పంట సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులతో మంగళవారం మాట్లాడుతారని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్, ఏఈవో లక్ష్మీ ప్రసన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

- **ఇసుక వేలం :** జక్రాన్‌పల్లి, మార్చి 18: మండలంలోని మనోహరాబాద్ గ్రామపంచాయతీలో సోమవారం ఇసుక వేలం నిర్వహించగా.. చిన్న గంగారాం రూ.1,21,500కు దక్కించుకున్నట్లు తహసీల్దార్ కిరణ్మయి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.
- **24,25 తేదీల్లో భగవద్గీత తరగతులు :** సుభాష్‌నగర్, మార్చి 18: నగరంలోని వర్ని రోడ్డులో ఉన్న జనార్దన్ గార్డెన్‌లో శ్రీవిపంచి ఆధ్వర్యంలో ఈనెల 24, 25వ తేదీల్లో భగవద్గీత తరగతులు నిర్వహించనున్నట్లు ప్రముఖ రచయిత్రి తిరునగరి గిరిజాగాయత్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు సెల్ నంబర్ 9440338370లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శాస్త్రీయ నృత్యం, భారతీయ చిత్రకళ అంశాలపై కూడా తరగతులు ఉంటాయని తెలిపారు.
- **శుభాకాంక్షలు:** ఖలీల్‌వాడి మార్చి 18: నిజామాబాద్ జిల్లా డిప్యూటీ టాన్స్‌పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీలను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
- **చెరువు పూడికతీత పనుల పరిశీలన:** రుద్రూర్, మార్చి 18: మండల కేంద్రంలోని చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను ఎంపీడీవో సురేశ్‌బాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు.
- **మేడిచర్లకు 'కీర్తి' పురస్కారం:** సుభాష్‌నగర్, మార్చి 18: నగరానికి చెందిన కవిభారతి మేడిచర్ల ప్రభాకర్‌రావుకు 2022 కీర్తి పురస్కారానికి ఎంపికైనట్లు తెలంగాణ గాయత్రీ ధార్మిక సాంస్కృతిక సేవా సంస్థ కార్యదర్శి అరుణశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 న డా.ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించనున్న ప్రదానోత్సవంలో టీయూ ఉపాధ్యక్షులు తంగెడి కిషన్‌రావు పురస్కారాన్ని అందజేస్తారని తెలిపారు.
- **29న 'చందనాగ్ని' పుస్తకావిష్కరణ :** సుభాష్‌నగర్, మార్చి 18: నగరంలోని హరిచరణ్ మార్వాడి విద్యాలయం ప్రాంగణంలో ఈ నెల 29న హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో సుమధుర కవి వీపీ చందన్‌రావు రచించిన చందనాగ్ని కవితా సంపుటి ఆవిష్కరణ సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తామని, సాహితీ అభిమానులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.
- **వివాహిత అదృశ్యం:** వినాయక్‌నగర్, మార్చి 18: నిజామాబాద్ నగరంలోని మహాలక్ష్మీనగర్ కాలనీకి చెందిన సనిరాజ్ సాంగ్వీ అనే వివాహిత అదృశ్యమైనట్లు నాల్గో టౌన్ ఎస్సై సంజీవ్ తెలిపారు. సోమవారం ఉదయం తన భర్తతో గొడవ పడగా.. తన ఇద్దరు పిల్లలను ఇంట్లోనే వదిలేసి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఆమె భర్త ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 87126 59840 నంబర్ లేదా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ముప్కాల్‌లో..

ముప్కాల్, మార్చి 18: రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతు వేదిక నుంచి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంటల సాగు వివరాలను శాస్త్రవేత్తలు తెలుపుతారని పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

## 7వ రోజుకు చేరిన మహా పాదయాత్ర

పాదయాత్రలో మంగి రాములు మహరాజ్

నందిపేట్, మార్చి 18: మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ ఈనెల 11న 230 మంది తన భక్తబృందంతో కలిసి ప్రారంభించిన పాదయాత్ర సోమవారం నాటికి లాతూర్ చేరుకుంది. అక్కడ కస్తూరి మంగల్ కార్యాలయంలో మహరాజ్‌కు భక్తులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. లోక కల్యాణార్థం తన గురువైన అయిలాపూర్ చంద్రబింబ మహరాజ్ పండరిపూర్ విఠలేశ్వర స్వామి వద్దకు మహాపాదయాత్ర చేసేవాడని, ఆయనను స్ఫూర్తిగా మహాపాదయాత్ర చేస్తున్నట్లు రాములు మహరాజ్ తెలిపారు. ఏడు రోజులుగా పాదయాత్ర చేస్తున్నామని పేర్కొన్నారు. మరో ఏడు రోజుల్లో పండరీపూర్‌కు చేరుకుంటామని అన్నారు. ఈ పాదయాత్రలో కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు సంజీవ్ మహరాజ్, ఎల్లన్న, కండక్టర్ నారాయణ, జనార్దన్, అంబకంటి ముత్యం పాల్గొన్నారు.

## మోర్తాడ్ డిగ్రీ కళాశాలకు రూ.5కోట్లు మంజూరు

మోర్తాడ్, మార్చి18: మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం-ఉషా పథకం కింద రూ.5కోట్లు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈపథకం కింద 13 కళాశాలలు ఎంపిక కాగా జిల్లా నుంచి మోర్తాడ్ డిగ్రీకళాశాల ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈపథకం కింద వచ్చే నిధులతో మౌలిక వసతుల కల్పన, తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంథాలయం అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. న్యాక్ 'ఏ' గ్రేడ్ కోసం, అటానమస్ స్టేటస్ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ కళాశాల ఈ పథకానికి ఎంపిక కావడానికి సహకరించిన కమిషనర్, ఉన్నతాధికారులు, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.

## రైతులకు విత్తన పసుపు పంపిణీ

పసుపును రైతులకు అందజేస్తున్న శాస్త్రవేత్త మహేందర్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, మార్చి18: మండల కేంద్రంలోని పసుపు పరిశోధన స్థానంలో సోమవారం రైతులకు విత్తన పసుపు పంపిణీ చేశారు. దుగ్గిరాల ఎరుపు, సేలం, బీఎస్ ఆర్2, పితంబర్ రకాల విత్తన పసుపును రైతులకు అందజేసినట్లు పసుపు పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు. మోర్తాడ్ మండలం శెట్‌పల్లి, ముప్కాల్ మండలం రెంజర్ల, కమ్మర్‌పల్లి మండలంలోని హాసాకొత్తూర్, చౌట్‌పల్లి, కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన 20 మంది రైతులకు సుమారు 40 క్వింటాళ్ల విత్తన పసుపు అందజేసినట్లు పేర్కొన్నారు.

## పిల్లల చావుకు కారణమైన తల్లికి ఐదేండ్ల జైలు

నందిపేట్, మార్చి 18: తన ఇద్దరు పిల్లలు మను, శ్రీయల చావుకు కారణమైన నందిపేట్‌లోని రాజనగర్‌కు చెందిన పల్లపు అమృత అనే మహిళకు ఐదేండ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానాను విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత సోమవారం తీర్పును వెల్లడించారు. 2022 ఫిబ్రవరి 28న పల్లపు అమృత కుటుంబ తగాదాలతో తన పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు గుత్ప ఎత్తిపోత పతకం ప్రధాన కాలువలో ముందుగా ఇద్దరు పిల్లలను తోసేసింది. ఆ తర్వాత ఆమె కాలువలోకి దూకి ఆత్మహత్యకు యత్నించింది. రోడ్డు గుండా వెళ్తున్న స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ రాకేశ్ కాలువలోకి దూకి ఆమెను కాపాడారు. ఆ పాటికే అమృత పిల్లలు కాలువ ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ మేరకు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పును వెల్లడించినట్లు ఎస్సై రాహుల్ వివరించారు.

## జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక

సుశాంక్

మోర్తాడ్, మార్చి18: జాతీయస్థాయి సీనియర్ కబడ్డీ జట్టుకు మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన సుశాంక్ ఎంపికయ్యారని పాలెం గ్రామ పీఈటీ నచ్చయ్య సోమవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. సుశాంక్‌ను గ్రామస్తులు అభినందించారు.

## జాతర ప్రారంభం

ముస్తాబైన మహాదేవుని ఆలయం

కమ్మర్‌పల్లి, మార్చి 18: మండలంలోని హాసాకొత్తూర్‌లో అన్నపూర్ణ సమేత మహాదేవస్వామి జాతర, కల్యాణ మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మంగళవారం కల్యాణోత్సవం, అన్నదానం, రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జాతరకు స్వామివారి ఆలయం ముస్తాబైంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనీకాంత్, కార్యదర్శి శ్రవణ్, ఉపాధ్యక్షుడు రాజుల బావులు కోరారు.

# గర్భిణులకు సీమంతాలు

గర్భిణులు, చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్లు

ఆర్మూర్ టౌన్,మార్చి18: పట్టణంలోని మామిడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమం ఏసీడీపీవో ఆర్.జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బాలింతలకు తల్లి పాలు, చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా తీసుకోవాల్సిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. మూడు నుంచి ఆరేండ్ల వయస్సు గల చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని, చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. సమయపాలన పాటించని టీచర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు జగదాంబ, గోదావరి, సంగీత శైలజ పాల్గొన్నారు.

కొల్లూర్‌లో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న టీచర్ సుజాత

### చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

కోటగిరి, మార్చి 18: నిత్యం చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని కొల్లూర్ అంగన్‌వాడీ టీచర్ సుజాత అన్నారు. పోషణ పక్షంలో భాగంగా సోమవారం పొతంగల్ మండలం కొల్లూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ఆహారంగా చిరుధాన్యాలు తీసుకునేలా గ్రామంలో అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ TC పోయినది

★BOLLISHETY ANILKUMAR S/o. BOLLISHETY GANGARAM R/o. దూదిగాం, మం॥ మెండోరా, జి॥ నిజామాబాద్ నేను శ్రీ విజయసాయి జూనియర్ కాలేజ్ బోధన్‌లో ఇంటర్మీడియట్ చదివాను. నా యొక్క TC (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్) రి.నెం.13209 (Adm no.12846) బైక్‌పై దూదిగాం నుండి మెండోరకు వెళ్ళుచుండగా పోయినది. దొరికినవారు.సెల్:90143 22685

NTZ-324629

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం



పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ కార్యదర్శి

బోధన్ రూరల్, మార్చి 18: సాలూర మండలంలోని హున్సా గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సొసైటీ కార్యదర్శి హన్మంత్‌రావు ప్రారంభించారు. రైతులు దళారుల బారిన పడవద్దని , కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.6750 ఉందన్నారు. రైతులు రమేశ్, వినోద్‌రావు, సంజుపటేల్, సంగ్రామ్, రాములు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

బోధన్ రూరల్, మార్చి 18: సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన వ్యాపారి షేక్ హైమద్ హుస్సేన్ రంజాన్ పండుగా సందర్భంగా పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 45 మందికి పది రకాల నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులుపాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాలు

ముప్కాల్ (మెండోరా) మార్చి 18: తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాల్లో 6,7,8,9 తరగతుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుదర్శన్ సోమవారం తెలిపారు. విద్యార్థులు 4వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు వచ్చేనెల 21న పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. tgtw gurukulam. telangana. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## బోధన్ మున్సిపల్ డీఈఈ సరెండ